# నమస్తే తెలంగాణ
# మెదక్

I | హైదరాబాద్, మంగళవారం 30 ఏప్రిల్ 2024 | MEDAK



సదాశివపేట రోడ్‌షోలో మాట్లాడుతున్న హరీశ్‌రావు. పక్కన ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

# గులాబీ దూకుడు

## లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్

- కేసీఆర్ కావాలంటున్న సబ్బండ వర్గాలు
- మెదక్, జహీరాబాద్‌లో కారు ముందంజ
- కరీంనగర్, భువనగిరిలో జోరుగా ప్రచారం
- రెండోస్థానం కోసం పోటీ పడుతున్న బీజేపీ, కాంగ్రెస్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- సుడిగాలి పర్యటనలు చేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు
- కాంగ్రెస్, బీజేపీలపై తనదైన శైలిలో విమర్శనాస్త్రాలు
- హరీశ్‌రావు దూకుడుతో ఉక్కిరి బిక్కిరవుతున్న బీజేపీ, కాంగ్రెస్
- ఇంటింటా ప్రచారంతో జోరుమీదున్న బీఆర్ఎస్ క్యాడర్
- విస్తృత ప్రచారం చేస్తున్న అభ్యర్థులు

సోమవారం సిద్దిపేటలో కేసీఆర్ రోడ్‌షోను తిలకిస్తున్న ప్రజలు

*''మళ్లేసుడు కాదు.. ఇప్పుడే ఎలచ్చన్ పెట్టుర్రి. ఇప్పుడే తెలంగాణ పార్టీ గెలుస్తది. మిషన్‌ల గురించి తెల్వక మోస పోయినం. కేసీఆర్ దేవుడు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. మూడు నెలల్లో పొలాలు ఎండిపోయినయి.కరెంట్ పోయింది. ఫ్రీ బస్సుతో జనం సచ్చిపోతుండ్రు. రేవంత్‌రెడ్డి పింఛన్లు నాలుగు వేలు చేస్తా అన్నడు.. చేయకనే పాయే. రుణమాఫీ మాట లేదాయే, కల్యాణలక్ష్మి లేకపాయే.. తులం బంగారం అన్నడు.. ఎక్కడ పోయింది. మహిళలకు రూ.2500 ఇస్తన్నడు.. అవి ఎటుపాయే..కాంగ్రెస్ పార్టీ అంతా మోసం చేసింది. మీరు అనవసరంగా ఐదేండ్లు టైం పెట్టిండ్రు. ఇప్పుడు ఎలచ్చన్‌లు పెట్టుండ్రి.. మళ్ల కేసీఆర్ సార్ అస్తడు. కారుకు మళ్లేసుడే'.. అని గజ్వేల్ సమీకృత మార్కెట్ యార్డులో మెదక్ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డితో జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన ఐలవ్వ అన్నమాట. ఒక్క ఐలవ్వనే కాదు.. ఇలా సబ్బండ వర్గాల ప్రజల నుంచి వస్తున్న మాటలు ఇవే. కేసీఆర్ సార్ రావాలని బలంగా కోరుకుంటున్నారు. ఈ నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలకు ఇప్పుడు విసుగు వచ్చింది. ప్రజలంతా ఓట్లతో కాంగ్రెస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధమవుతున్నారు. ఇంటి పార్టీ బీఆర్ఎస్ తమకు శ్రీరామరక్ష అని గుర్తుచేస్తున్నారు.*

సిద్దిపేట, ఏప్రిల్ 29(నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జోరు మీద ఉన్నది. ప్రచారంలో కారు దూసుకపోతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రతో క్యాడర్‌లో జోష్ నెలకొంది. కేసీఆర్ బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సాయంత్రం కాగానే కేసీఆర్ సభల లైవ్‌లు చూస్తున్నారు. కేసీఆర్ ప్రసంగంపై ప్రజల మధ్యన చర్చ జరుగుతున్నది. కాంగ్రెస్, బీజేపీలకన్నా కేసీఆర్ నయమని, ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని సబ్బండవర్గాల ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామ చావిడి, చాయ్ హోటల్, నలుగురు కూర్చున్న చోట, మార్కెట్ యార్డుల్లో, బీడీల ఖార్కానా.. ఇలా ప్రతి దగ్గర ఇదే చర్చ జరుగుతున్నది. మళ్లీ తెలంగాణ ఉద్యమ రోజులు వచ్చాయని ప్రతి ఒక్కరిలో ఇదే చర్చ జరుగుతున్నది. అధికారంలోకి రావడానికి అలవికాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కాక ప్రజలను మోసం చేసిందని ప్రజలకు తెలిసివస్తున్నది. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలు భగ్గుమంటున్నారు. బీజేపీ అన్ని ధరలు పెంచి ఆగం చేసిందని, తెలంగాణకు ఆ పార్టీ చేసిందేమీ లేదని ఈ సందర్భంగా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఈ రెండు పార్టీల కంటే బీఆర్ఎస్ మనకు శ్రీరామరక్ష అని గట్టిగా విశ్వసిస్తున్నారు. వారం రోజులుగా బీఆర్ఎస్‌కు మంచి ఆదరణ కనిపిస్తున్నది. మేలో ఉమ్మడి మెదక్ జిల్లాలో కేసీఆర్ బస్సు యాత్రలు, సభలు ఉన్నాయి. మెదక్ నుంచి డబుల్ హ్యాట్రిక్, జహీరాబాద్ నుంచి బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని గులాబీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా పరిధిలోకి వచ్చే కరీంనగర్, భువనగిరి పార్లమెంట్ స్థానాల్లోనూ బీఆర్ఎస్‌కు మంచి ఆదరణ కనిపిస్తున్నది. ఇక్కడ సైతం విజయం సాధిస్తామన్న ధీమా గులాబీ క్యాడర్‌లో నెలకొన్నది.

**మెతుకుసీమలో బలంగా గులాబీ పార్టీ**

ఉమ్మడి జిల్లా పరిధిలోని మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థానాల్లో కారు ముందంజలో ఉంది. కాంగ్రెస్, బీజేపీలు రెండో స్థానం కోసం పోటీ పడుతున్నాయి. నాలుగు నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. వివిధ వర్గాలకు చెందిన వారంతా కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారు. ఆరు గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిన విషయాన్ని ప్రజలు గుర్తించారు. ఎన్నికల్లో తమ స్పష్టమైన తీర్పు చెప్పడానికి ప్రజలు సన్నద్ధమవుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో పది శాసనసభా స్థానాలకు ఏడు బీఆర్ఎస్ గెలుచుకున్నది. బలంగా ఉన్న బీఆర్ఎస్ ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటడానికి క్యాడర్ ఉత్సాహంగా పనిచేస్తున్నది. ఇటీవల సంగారెడ్డి జిల్లాలోని సుల్తాన్‌పూర్ వద్ద మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఆశీర్వాద సభను బీఆర్ఎస్ నిర్వహించింది. ఈ సభకు భారీగా జనం హాజరయ్యారు. ఈ సభలో కేసీఆర్ ప్రసంగాన్ని జనం ఆసక్తిగా విన్నారు. ఈ సభతో క్యాడర్‌లో జోష్ వచ్చింది. మరోవైపు మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఉమ్మడి మెదక్ జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు, సమావేశాల్లో పాల్గొంటూ ప్రజలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు అర్థమయ్యే తరహాలో వివరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉమ్మడి మెదక్ జిల్లా మీద కక్షకట్టింది. అభివృద్ధి పనుల నిధులను ఆపారు. రోడ్ల పనులు రద్దు చేశారు. సిద్దిపేట నుంచి విద్యాసంస్థలను కొడంగల్‌కు తరలించుకపోయిన విషయాన్ని ప్రజల మధ్య చర్చ పెడుతున్నారు. ఆరు గ్యారెంటీలు, అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నికల్లో ప్రజలు ఆలోచన చేసి ఓటు వేయాలని కోరుతున్నారు. ఇటీవల వడగండ్ల వర్షంతో ధాన్యం తడవడంతో సిద్దిపేట, మెదక్ జిల్లాలోని కొన్ని కొనుగోలు కేంద్రాలను హరీశ్‌రావు సందర్శించారు. ఆ సమయంలో రైతులు తమ గోడు చెప్పుకున్నారు. కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయామని చెప్పారు. కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నారని, మళ్లీ కేసీఆర్ రావాలని అక్కడ రైతులు చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్యనేతలు గ్రామాల్లో పర్యటించిన సందర్భంలో సబ్బండ వర్గాల ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్న మాట ఒక్కటే అది కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ఇంటింటా ప్రచారం ముమ్మరం చేశారు. సర్వే ఫలితాలు బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండడంతో క్యాడర్‌లో రెట్టించిన ఉత్సాహం నెలకొన్నది. పార్టీ విజయ మే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

# గ్యారెంటీలతో మోసం చేసిన కాంగ్రెస్

- అసెంబ్లీ ఎన్నికలప్పుడు బాండ్ పేపర్లపై ప్రామిస్
- ఎంపీ ఎన్నికల్లో దేవుడిపై ప్రామిస్
- ఎన్నికల్లో మోసం చేసిన కాంగ్రెస్‌ను, ఏమి చేయని బీజేపీని బొందపెట్టాలి
- మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- గెలిచిన నెల రోజుల్లో రూ. 100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు
- సదాశివపేట రోడ్‌షోలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

సదాశివపేట, ఏప్రిల్ 29: ఆరు గ్యారెంటీలు అన్ని చెప్పి గద్దెనెక్కి మోసం చేసిన కాంగ్రెస్‌ను, పదేండ్లలో తెలంగాణకు ఏమిచేయని బీజేపీని ఎంపీ ఎన్నికల్లో బొందపెట్టాలని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. గురువారం మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో సదాశివపేటలో హరీశ్‌రావు రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్ షో స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి సిద్దాపూర్ గౌని, సుభాష్‌రోడ్డు మీదుగా గాంధీ చౌక్ వరకు చేరుకుంది. అనంతరం గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన రోడ్ షోలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఇంత ఘోరమైన పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలన్నారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పారన్నారు. రెండు లక్షల రుణమాఫీ అయినోళ్లు కాంగ్రెస్‌కు ఓటియ్యాలి, రుణమాఫీ కానోళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. రైతుభరోసా, వడ్లు, మక్కలకు రూ. 500 బోనస్ ఏమైందని కాంగ్రెస్‌ను ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బాండ్ పేపర్లపైన రాసిచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో దేవుడి మీద ఒట్లు వేసి గెలవాలని చూస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంటు ఇస్తే నేడు 14 గంటల కరెంటు మాత్రమే వస్తున్నదన్నారు. కరోనా కష్టకాలంలో రైతుబంధు వేశామని, రైతు బీమా ఇచ్చామన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ మోసపోయే పరిస్థితి వస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. నాలుగు నెలల పింఛన్ ఇస్తామని చెప్పి నాలుగు నెలలైందని, ఇప్పటికీ పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జనవరి పింఛన్ డబ్బులు ఎగ్గొట్టిందన్నారు. పింఛన్‌దారులకు రేవంత్‌రెడ్డి ఎనిమిది వేలు బాకీ పడ్డారని, ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. ప్రతి మహిళకు ప్రభుత్వం పది వేలు బాకీ పడిందని, అవి తీర్చాకనే గ్రామాల్లోకి రావాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని మాటచెప్పి తప్పినట్లు హరీశ్‌రావు గుర్తుచేశారు. సంగారెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసిన విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

**సేవకుడిగా పనిచేస్తా..**
**- మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి**

ఎంపీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానని బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అన్నారు. గెలిచిన నెల రోజుల్లోనే సొంత డబ్బులు రూ. 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాతో తనకు 11 ఏండ్ల అనుభవం ఉందన్నారు. ఏడున్నర సంవత్సరాల పాటు జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌గా పనిచేసి ప్రజలకు సేవలందించానన్నారు. అదేగడ్డపై ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, పేదలకు ఉచితంగా పెండ్లీలు చేసుకునేందుకు ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్‌హాల్ నిర్మిస్తానన్నారు. వేలాది పేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో పేద విద్యార్థులకు కోచింగ్, యువతకు వృత్తి నైపుణ్య కోర్సులు ఏర్పాటు చేస్తానన్నారు. యువతకు శిక్షణ అందించి జాబ్‌మేళా ద్వారా ఉపాధి అవకాశం కల్పిస్తానన్నారు. 15 రోజులు తన వెంట నడిస్తే జీవితకాలం మీ వెంటే ఉంటానని కర్యకర్తలకు భరోసా ఇచ్చారు. సంగారెడ్డి జిల్లా తనకు అనువణువు తెలుసని, ఎంపీగా గెలిస్తే పరిపాలన అనుభవంతో ఇక్కడి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డీసీసీబీ ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోడూరి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు శివరాజ్‌పాటిల్, ఎంఏ ముఖీమ్, రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సదాశివపేట ర్యాలీలో పాల్గొన్న హరీశ్‌రావు, పక్కన అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట రోడ్ షోలో పాల్గొన్న అశేష జనం

# నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్

- రామమందిరం పేరుతో ఓట్లను దండుకోవాలని చూస్తున్న బీజేపీ
- వెంకట్రామిరెడ్డి గెలిస్తే రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు సేవ చేస్తడు..
- ప్రచారంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

మెదక్ జిల్లా గొల్లపల్లిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, ఏప్రిల్ 29: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు ఆశపడి ఓటేస్తే అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం మోసం చేసిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆరోపించారు. సోమవారం నర్సాపూర్ మండలంలోని తుజాల్‌పూర్, తిర్మలాపూర్, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి, లింగాపూర్, అచ్చంపేట్, నారాయణపూర్, మంతూర్, రెడ్డిపల్లిలో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ.. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ ప్రజలకు, రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేసిందేమీ లేదని, రామమందిరం పేరుతో ఓట్లను దండుకోవాలని చూస్తున్నదన్నారు. కేసీఆర్ యావత్ హిందూ సమాజం గర్వించేలా యాదాద్రి ఆలయాన్ని నిర్మించారన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగిస్తుందన్నారు. వెంకట్రామిరెడ్డి రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తానని ప్రకటించారని, అతన్ని గెలిపించుకుందామని సునీతా లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయీముద్దీన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్యంగౌడ్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగరావు, సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, కొండల్, ఆంజనేయులు, నర్సింగ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములు, కరుణాకర్, రవి, సేనాధిపతి, మానయ్య పాల్గొన్నారు.

## కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి

### పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, ఏప్రిల్ 29: పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో మే 8న బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా కేసీఆర్ నిర్వహించనున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఇస్నాపూర్ చౌరస్తా ప్రాంతాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్నిగ్రామాలు, మున్సిపాలిటీలు, బల్దియా డివిజన్ల నుంచి పెద్దఎత్తున జనసమీకరణ చేయాలని సూచించారు. కనీవినీ ఎరుగని రీతిలో కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. మెదక్ గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని, రికార్డు మెజార్టీతో వెంకట్రామిరెడ్డి గెలువబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ ఎంపీపీ దేవానంద్, మాజీ సర్పంచ్‌లు ఉపేందర్, వెంకట్‌రెడ్డి, నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, ప్రభాకర్‌గుప్త, మేరాజ్‌ఖాన్, సందీప్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, అబేద్, తులసిగౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

# జహీరాబాద్ బరిలో 19మంది అభ్యర్థులు

- 26 మందికి నామినేషన్లు ఉపసంహరించుకున్న ఏడుగురు
- మే 13న ఉదయం 7నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్
- ఓటు వేయనున్న 16,40,755 మంది ఓటర్లు
- ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగిసిందని, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానంలో 19 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ వివరాలు వెల్లడించారు. ఈనెల 18 నుంచి 25 వరకు నామినేషన్లను స్వీకరించగా, 26న నామినేషన్ల పరిశీలన పూర్తయిందని గుర్తుచేశారు. మొత్తం 40 మంది అభ్యర్థులు 68 నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూటినీ తర్వాత 26మంది అభ్యర్థులు బరిలో నిలిచారని, అందులో సోమవారం ఏడుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్టు పేర్కొన్నారు. నామినేషన్ల ఉపసంహరణ తరువాత మొత్తం 19 మంది అభ్యర్థులు బరిలో నిలవగా, ముగ్గురు అభ్యర్థులు జాతీయ గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు బీఆర్ఎస్ నుంచి గాలి అనిల్‌కుమార్, బీజేపీ నుంచి బీబీ పాటిల్, కాంగ్రెస్ నుంచి సురేశ్‌కుమార్ షెట్కార్ బరిలో నిలిచారని తెలిపారు. ఆరుగు అభ్యర్థులు రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీ అభ్యర్థులు బరిలో నిలవగా, అందులో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అభ్యర్థి కొత్త బలిజ బస్వరాజ్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి రుద్రప్ప మచ్చేందర్, అలియెన్స్ ఆఫ్ డెమొక్రెటిక్ రీఫార్మ్స్ అభ్యర్థి చవగని మణి, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి టీడీఎస్ మణి, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థి మల్లెపు మోహన్‌రెడ్డి, ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థి రోమల బాబు దుర్గయ్య ఉన్నారని, మిగతా 10మంది స్వతంత్రులు ఉండగా, వారిలో అశోక్ తలారి, కమ్మరి ఆనందీశ్వర్, జైపాల్ నాయక్ జడవత్, మహమ్మద్ సద్దాం, మహదేవ్‌స్వామి మఠం, బి.మారుతిరావు, ఎండీ యాకూబ్‌షరీఫ్, రమేశ్ సజ్జాపూర్, ఎస్.రాజు, సత్యనారాయణగౌడ్ కోవురి బరిలో ఉన్నారని తెలిపారు. ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో నిలవడంతో రెండు బ్యాలెట్ మిషిన్లు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు.

**ఓటు వేయనున్న 16,40,755 మంది ఓటర్లు**

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 16,40,755 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోన్నారని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. అందులో 8,01,563 మంది పురుషులు, 8,39,133 మంది మహిళలు, 59 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని పేర్కొన్నారు. మే 13న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5వరకు పోలింగ్ జరుగుతుందని వెల్లడించారు. జిల్లాలోని ప్రతిఒక్కరూ ఓటు వేయాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేయాలన్నారు. 85 ఏండ్లు పైబడిన వృద్ధులు, 40శాతం అంగవైకల్యం ఉన్న దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఎక్కువ సంఖ్యలో ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు ఏర్పాటు చేయనున్నటు పేర్కొన్నారు. ఓటర్లు 12 గుర్తింపు పొందిన కార్డుల్లో ఏదేని కార్డుతో ఓటు వేయాలన్నారు. ఇప్పటికే ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మెడికల్ కిట్‌లు, ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ పాల్గొన్నారు.

## మెదక్ బరిలో 44 మంది

మెదక్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): మెదక్ పార్లమెంట్ స్థానానికి జరిగే ఎన్నికల బరిలో 44 మంది నిలిచారు. ఈనెల 18 నుంచి 25 వరకు నామినేషన్లు స్వీకరించారు. మొత్తం 54 మంది 90 నామినేషన్లు సమర్పించారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన ప్రక్రియను నిర్వహించారు. ఇందులో స్వతంత్ర అభ్యర్థి కళ్లు నర్సింహులు గౌడ్ నామినేషన్‌ను తిరస్కరణకు గురైంది. 53 మంది నామినేషన్లను ఆమోదించారు. సోమవారం 9 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. బరిలో నిలిచిన వారిలో 15 మంది అభ్యర్థులు వివిధ జాతీయ, రాష్ట్రీయ గుర్తింపు పొందిన పార్టీల వారు కాగా, 29 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ నుంచి నీలం మధు, బీజేపీ నుంచి రఘునందన్‌రావు పోటీలో ఉన్నారు.

## బీరప్ప దయతో చల్లగా ఉండాలి


ఎల్లారెడ్డిపేటలో బీరప్ప ఆలయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

తొగుట ఏప్రిల్ 29: బీరప్ప దయతో ప్రజలు చల్లగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే, కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిపేటలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో దేవాలయాల అభివృద్ధికి పెద్ద పీట వేశారని చెప్పారు. మన కొమురవెల్లి మల్లన్న పేర కేసీఆర్ మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మించారని చెప్పారు. నాడు కేసీఆర్ చేపట్టిన రైతు సంక్షేమ పథకాలతో రైతుల ముఖంలో సంతోషం వెల్లివిరియగా, నేడు పంటలు ఎండిపోవడంతో రైతులు బాధపడుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, ఎంపీటీసీ స్వామి, సొసైటీ వైస్‌చైర్మన్ యాదగిరి, మాల్లారెడ్డి, రాంరెడ్డి, కనకయ్య, వెంకట్‌గౌడ్, బూత్ అధ్యక్షుడు భాస్కర్, ప్రవీణ్, రాజయ్య, యాదగిరి పాల్గొన్నారు.

**అమ్మవారి ఆలయంలో పూజలు**

మిరుదొడ్డి, ఏప్రిల్ 29: ధర్మారం గ్రామంలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉత